సాక్షి
అల్లూరి సీతారామరాజు జిల్లా

మంగళవారం । 28 । నవంబర్ । 2023



వంజంగి హిల్స్ రోడ్డు విస్తరణ
సాక్షి,పాడేరు: వంజంగి హిల్స్‌లోని కంబాలు బయలుకు వెళ్లే మట్టిరోడ్డు విస్తరణ పనులు సోమవారం ప్రారంభమయ్యాయి.



స్పందనకు 54 అర్జీలు
రంపచోడవరం ఐటీడీఏలో సోమవారం నిర్వహించిన స్పందనలో గిరిజనుల నుంచి 54 అర్జీలను స్వీకరించారు. 8లో



సామూహిక పూజలు
కార్తీక సోమవారం సందర్భంగా కొయ్యూరు భ్రమ రాంబిక మల్లికార్జునస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, సామూహిక వ్రతాలు నిర్వహించారు.

న్యూస్‌రీల్

కొయ్యూరు సీఐ స్వామినాయుడుకు బదిలీ
- సమస్యలు పరిష్కరించడంలో తనకంటూ ప్రత్యేక ముద్ర



కొయ్యూరు: స్థానిక సీఐ సీఐ స్వామినాయుడు రాజవొమ్మంగి సీఐగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో రాజవొమ్మంగి సీఐ బాజీలాల్ నియమితులయ్యారు. స్వామినాయుడు ప్రజా సమస్యల పరిష్కారంలో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. బాలారేవులలో తాగునీటి ట్యాంకు ఏర్పాటుకు కృషి చేశారు. గరిమండలో తాగునీటి ట్యాంకును ఏర్పాటు చేసి 300 మంది మహిళలకు బిందెలు పంపిణీ చేశారు. చింతపల్లిలో ఏర్పాటుచేసిన సదరం శిబిరం విజయవంతం చేయడంలో కీలకపాత్ర పోషించారు. ఆపరేషన్ పరివర్తన్‌లో గంజాయి పంటను ధ్వంసం చేశారు. అంతాడ పంచాయతీ తాటిమానిపాలెంలో అగ్నిప్రమాద బాధితులకు తనవంతు సాయం అందించారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం నుంచి ఉత్తమ అధికారిగా పురస్కారం అందుకున్నారు. సాటి అధికారులకు స్ఫూర్తిదాయకంగా నిలిచారు.

హౌసింగ్ ఇన్‌చార్జి ఏఈగా సూరిబాబు



గూడెంకొత్తవీధి: హౌసింగ్ సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్న సెగ్గే సూరిబాబును ఇన్‌చార్జి ఏఈగా నియమిస్తూ కలెక్టర్ సుమిత్ కుమార్ ˆసోమవారం ఆదేశాలు జారీ చేశారు. ఇంత వరకు ఇక్కడ పనిచేసిన ముక్కలి వినయ్‌ను పెదవలస సచివాలయానికి తరలించారు. ఆయన రెండు విధులు చేయడం కష్టం కావడంతో సూపర్‌వైజర్ సూరిబాబుకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు.


చలిగాలుల విజృంభణ
- తగ్గుతున్న ఉష్ణోగ్రతలు



పాడేరులో చలిమంటను ఆశ్రయించిన కూలీలు

సాక్షి,పాడేరు: జిల్లాలో మళ్లీ చలిగాలులు విజృంభిస్తున్నాయి. ఆదివారం నుంచి వాతావరణంలో మార్పులు ఏర్పడి ఉష్ణోగ్రతలు తగ్గుతున్నాయి. సోమవారం చింతపల్లి వ్యవసాయ పరిశోధన స్థానంలో 15.8 డిగ్రీలు, అరకులోయ, పాడేరు మండలం మినుములూరు కేంద్ర కాఫీబోర్డు కార్యాలయాల వద్ద 16 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సోమవారం ఉదయం పొగమంచు తీవ్రత లేనప్పటికి చలిగాలులు అధికమయ్యాయి. సాయంత్రం ఐదుగంటల నుంచే చలితీవ్రత నెలకొనడంతో మండల కేంద్రాలు, ప్రధాన జంక్షన్లలో జనసంచారం తక్కువగా ఉంది. .ప్రజలు చలిమంటలను ఆశ్రయించడంతో పాటు ఉన్నిదుస్తులను వినియోగిస్తున్నారు.

కరాటే పోటీల్లో గిరి యువకుడి ప్రతిభ



ప్రతిభ కనబరిచిన టోనీతో కోచ్ చిట్టిబాబు

అనంతగిరి: విశాఖ పోర్టు స్టేడియంలో ఈ నెల 24వ తేదీ నుంచి 26 వరకు నిర్వహించిన 19వ డబ్ల్యూకేఐ అంతర్జాతీయ కరాటే చాంపియన్ షిప్–2023లో గిరి యువకుడు ప్రతిభ కనబరిచాడు. మండలంలోని పెద్దబిడ్డ గ్రామానికి చెందిన జన్నీ టోనీ సీనియర్స్ విభాగంలో బ్లాక్ బెల్ట్–55 కేజీస్‌లో ప్రథమ స్థానంలో నిలిచి పతకం సాధించాడు. ఈ సందర్భంగా అతను కోచ్ చిట్టిబాబు,ఆర్థిక సహాయం అందించిన శ్యాంగణేష్‌కు కృతజ్ఞతలు తెలిపాడు.

డివిజన్ కేంద్రమైన చింతూరులో రూ.39 కోట్లతో కొత్తగా నిర్మించిన 220/33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ విలీన మండలాల ప్రజలకు వెలుగురేఖగా మారనుంది. వరదల సమయంలో ముంపు మండలాల ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన ప్రభుత్వం ఈ సబ్‌స్టేషన్‌ను యుద్ధప్రాతిపదికన పూర్తయ్యేలా చర్యలు చేపట్టింది. ఇటీవలే నిర్మాణం పూర్తయిన దీనిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం అమరావతి నుంచి వర్చువల్ పద్ధతిలో ప్రారంభించనున్నారు. **ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.**

విలీనాన వెలుగురేఖ



ముఖ్యమంత్రి ప్రారంభించనున్న 220/33 కేవీ సబ్‌స్టేషన్

- **రూ.39 కోట్లతో చింతూరులో 220/33 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణం**
- నాలుగు మండలాలకు తీరనున్న విద్యుత్ వెతలు
- ప్రకృతి విపత్తుల్లోనూ నిరంతరం సరఫరా జరిగేలా చర్యలు
- నేడు వర్చువల్‌గా ప్రారంభించనున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్



కొత్తగా నిర్మించిన సబ్‌స్టేషన్ కార్యాలయం

చింతూరు: చింతూరు మండలంలోని పొల్లూరులో 460 మెగావాట్ల విద్యుదుత్పత్తి అవుతున్నా నాలుగు ముంపు మండలాల ప్రజలు తెలంగాణ విద్యుత్తుపైనే ఆధారపడాల్సిన దుస్థితి వుండేది. గతంలో తెలంగాణలోని సీతారామపట్నం నుంచి ఎటపాకలోని 132 కేవీ సబ్‌స్టేషన్‌కు విద్యుత్ సరఫరా జరిగేది. అక్కడి నుంచి పురుషోత్తపట్నం, నెల్లిపాక, కూనవరం, సరివెల, చింతూరు సబ్‌స్టేషన్లకు విద్యుత్ సరఫరా అయ్యేది. ఎటపాకలో గాలి దుమారం, భారీవర్షం వచ్చినా చింతూరు, కూనవరం, ఎటపాక, వీఆర్‌పురం మండలాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయేది. ఎటపాక 75 కిలోమీటర్ల దూరంలో ఉండడం, తుప్పలు, డొంకల మధ్య నుంచి కరెంటు లైన్లు ఉండడంతో విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు ఒకటి నుంచి రెండ్రోజులు పట్టేది. వర్షాకాలంలో భద్రాచలంలో గోదావరి వరద 53 అడుగులు దాటితే కూడా నాలుగు మండలాల్లో **విద్యుత్ సరఫరా నిలిపివేసేవారు. వరదల సమయంలో ఒక్కోసారి వారం నుంచి పది రోజుల** పాటు నాలుగు మండలాల ప్రజలు విద్యుత్ లేకుండా చీకటిలోనే కాలం గడపాల్సిన పరిస్థితులు నెలకొనేవి.

కలెక్టర్ చొరవతో..

కరోనా కారణంగా కొంతకాలం పాటు నిర్మాణ పనులు నిలిచినా కరోనా తగ్గిన వెంటనే విద్యుత్ అధికారులు దీనిపై ప్రత్యేక దృష్టి సారించి పనులను మరింత వేగవంతం చేసి సబ్‌స్టేషన్ నిర్మాణాన్ని పూర్తి చేశారు. ఇటీవల నాలుగు మండలాల్లో సంభవించిన వరదల నేపథ్యంలో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది. 10 రోజుల పాటు విద్యుత్ సరఫరా లేకపోవడంతో నాలుగు **మండలాల వరద బాధితులతో పాటు** అధికారులు **తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వరదల స**మయంలో చింతూరులో మకాం వేసి విద్యుత్ పరిస్థితిని గమనించిన కలెక్టర్ సుమిత్‌కుమార్ సైతం సబ్‌స్టేషన్ నిర్మాణం వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకున్నారు.

విద్యుత్ సరఫరా ఇలా..

చింతూరు మండలంలోని పొల్లూరు జలవిద్యుత్ కేంద్రం నుంచి తెలంగాణకు వెళ్లే 220 కేవీలైన్‌తో చింతూరులో కొత్తగా నిర్మించిన 220/33 కేవీ సబ్ స్టేషన్‌ను అనుసంధానం చేశారు. ఇక్కడి నుంచి చింతూరు మండలంలోని సరివెల, కూనవరం, నెల్లిపాక, పురుషోత్తపట్నం సబ్‌స్టేషన్లకు విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు చేపట్టారు. దీంతో గతంలోలా విద్యుత్ సరఫరాకు ఎటపాక సబ్‌స్టేషన్‌పై ఆధారపడాల్సిన దుస్థితి తప్పింది. నాలుగు విలీన మండలాల్లో చింతూరు, కూనవరం, నెల్లిపాక సెక్షన్లుండగా ఐదు సబ్‌స్టేషన్లున్నాయి. ఈ పరిధిలో 110 కిలోమీటర్ల మేర విద్యుత్ సరఫరా జరుగుతుండగా 2,200 విద్యుత్ స్తంభాలున్నాయి. చింతూరు సబ్ స్టేషన్ ప్రారంభంతో విద్యుత్ కష్టాలకు తెర పడనుంది.

చీకటి కష్టాలకు చరమగీతం
నాలుగు మండలాల ప్రజల విద్యుత్ కష్టాలను దూరం చేసేందుకు చింతూరులో రూ.39 కోట్లతో కొత్తగా 220/33 కేవీ సబ్‌స్టేషన్ నిర్మించారు. దీని ద్వారా ప్రకృతి విపత్తుల సమయంలోనూ నాలుగు మండలాలకు నిరంతర విద్యుత్ అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సబ్‌స్టేషన్ పనులు వేగవంతమయ్యాయి. ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత ఉదయ్‌భాస్కర్ ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పనులు త్వరితగతిన జరిగేలా చర్యలు తీసుకున్నారు.

స్వచ్ఛ ఐటీడీఏగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- పాడేరు ప్రాజెక్ట్ అధికారి అభిషేక్



ఐటీడీఏ ఆవరణలో పరిశుభ్రత కార్యక్రమాలపై సూచనలిస్తున్న పాడేరు ఐటీడీఏ పీవో అభిషేక్

సాక్షి,పాడేరు: పరిసరాల పరిశుభ్రత, పచ్చదనంతో స్వచ్ఛ ఐటీడీఏగా తీర్చిదిద్దడమే లక్ష్యమని పీవో అభిషేక్ పేర్కొన్నారు. సోమవారం ఆయన ఐటీడీఏ ఆవరణలో పచ్చదనం, పరిసరాల పరిశుభ్రత పనులను ఆయన పరిశీలించారు. అన్నిశాఖల అధికారుల వాహనాలకు పార్కింగ్ స్థలం కేటాయించేలా చర్యలు చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.

ఐటీడీఏ ప్రాంగణాన్ని నందనవనంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. పరిశుభ్రత కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. ఐటీడీఏకు వివిధ పనుల నిమిత్తం వచ్చిన వారికి ఆహ్లాదకర వాతావరణం కల్పించే లక్ష్యంతో ఉన్నామన్నారు. ఇందుకు అన్నిశాఖల అధికారులు, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో వెంకటేశ్వరరావు, గిరిజన సంక్షేమశాఖ ఈఈ డీవీఆర్ఎం రాజు,డీఈఈ అనుదీప్, ఐటీడీఏ ఏవో హేమలత, కాఫీ ఏడీ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిభావంతో మానసిక ప్రశాంతత
- తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన గాయని కొండవీటి జ్యోతిర్మయి
- తాజంగిలో ఘనంగా అడవితల్లికి హారతి





ప్రతిష్ఠించిన శివపార్వతుల విగ్రహం, అడవి తల్లికి హారతి ఇస్తున్న టీటీడీ ఆస్థాన గాయని జ్యోతిర్మయి

చింతపల్లి రూరల్: భక్తి భావంతో మానసిక ప్రశాంతత కలుగుతుందని తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన గాయని కొండవీటి జ్యోతిర్మయి అన్నారు. మండలంలోని తాజంగి దొంతులమ్మ ఆలయం వద్ద సోమవారం శివపార్వతుల విగ్రహ ప్రతిష్ఠ, అడవితల్లికి హారతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఆలయం ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడారు. ప్రతి ఒక్కరిలో భక్తి భావం పెంచుకోని చేడు అలవాట్లకు దూరంగా ఉంటు ప్రశాంత జీవనం సాగించాలన్నారు. ఈ ప్రాంతంలో అత్యధిక మంది గిరిజనులు హిందూ ధర్మాన్ని పాటిస్తుండటం ఆనందించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఏటా ఇక్కడ అడవి తల్లి హారతి కార్యక్రమం నిర్వహించేందుకు పాకలపాడు గురువుగారిపై ఉన్న భక్తి శ్రద్ధలే కారణం అన్నారు. ఆధ్యాత్మిక శ్రద్ధతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యతగా కృషి చేయాలన్నారు.

ప్లాస్టిక్ నివారణ కూడా మన అందరి బాధ్యత అన్నారు. కాలుష్య నివారణతో అందరు ఆరోగ్యంగా ఉండవచ్చునన్నారు. మధ్యాహ్నం భారీగా అన్న సమారాధన ఏర్పాటుచేశారు. అనంతరం అడవి తల్లి హారతి కార్యక్రమం నిర్వహించారు. పలు ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలి వచ్చారు. గ్రామం నుంచి కొండమీదనున్న ఆలయం వరకు భక్తులు శివనామస్మరణతో భజనలు చేస్తూ భారీ ఊరేగింపుగా వెళ్లారు. అక్కడ జ్యోతిర్మయి ప్రవచనాలు ముగిసేంత వరకు భజన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆరు గంటలకు అడవి తల్లికి హారతి సమర్పించారు. భక్తులు హారతి సమర్పిస్తున్నప్పుడు పెద్ద ఎత్తున హరహరమహాదేవా అంటు నినాదాలు చేస్తూ ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో భీమిలి సద్గురుసాయిరాం స్వామిజీ,ఎంపీపీ అనూషదేవి,ఆలయ కమిటీ సభ్యులు కవెర్ల గణపతి, ముస్య నారాయణరావు, శెట్టి మోహన్‌రావు, లకే సాగర్, వంతల రాము, కిముడు అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

మార్మోగిన శివనామస్మరణ



త్రిలింగేశ్వరస్వామిని దర్శించుకుంటున్న భక్తులు

- కార్తీక సోమవారం పురస్కరించుకుని ప్రత్యేక పూజలు



ఉమానీలకంఠేశ్వరస్వామి ఆలయంలో ప్రసాదాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కొట్టగుళ్ల భాగ్యలక్ష్మి దంపతులు



మత్స్యగుండంలో పూజలు చేస్తున్న భక్తులు

సాక్షి,పాడేరు: పవిత్ర కార్తీకమాసం రెండవ సోమవారంతో జిల్లాలోని అన్ని శివాలయాల్లోను ప్రత్యేక అభిషేకాలు జరిగాయి. భక్తులంతా వేకువజాము నుంచే శివాలయాలకు చేరుకుని పరమశివునికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. శివనామస్మరణ మార్మోగింది.పాడేరులోని పవిత్ర స్వయంభూ త్రిలింగేశ్వరస్వామి, ఉమానీలకంఠేశ్వరస్వామి ఆలయాలతో పాటు పాత పాడేరు, లగిశపల్లి, వంజంగి, తామరాపల్లి, గెడ్డంపుట్టు, తురాయిమెట్ట శివాలయాల్లో భక్తులు రద్దీ నెలకొంది. పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ తమర్బ నర్సింగరావు దంపతులు ఉమానీలకంఠేశ్వరస్వామిని దర్శించుకున్నారు.అనంతరం ఇక్కడ భక్తులకు వారు ఉచిత ప్రసాదాలను పంపిణీ చేశారు. పేదలు,సాధువులకు పలువురు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

హుకుంపేట: మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం, ఆధ్యాత్మిక కేంద్రాంతో పాటు మండలంలోని అడ్డుమండ, ఉక్కుర్బ, చట్రాయిపుట్టు శివాలయాల్లో భక్తులు భారీగా తరలి వచ్చి పూజలు నిర్వహించారు. మత్స్యగుండంలో మత్స్యగెడ్డ వద్ద పుణ్యస్నానాలు చేసిన అనంతరం మత్స్యదేవతలకు ప్రసాదం సమర్పించారు. పూజలు నిర్వహించారు. అనంతరం మత్స్యలింగేశ్వరస్వామిని దర్శించుకున్నారు.

బాధ్యతగా ఎన్నికల ప్రక్రియ విధులు
- కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశం



వీడియో సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

సాక్షి,పాడేరు: ఎన్నికల ప్రక్రియలో నిర్లక్ష్యం లేకుండా బాధ్యతగా విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. సోమవారం తన కార్యాలయం నుంచి జిల్లాలోని సబ్‌కలెక్టర్లు, తహసీల్దార్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటరు నమోదు, తొలగింపులను పారదర్శకంగా చేపట్టాలన్నారు. అరకులోయ, పాడేరు, రంపచోడవరం నియోజకవర్గాల పరిధిలో ఫారం-6 దరఖాస్తులు 3,141, ఫారం–7లు 2,052, ఫారం–8లు 7,884 పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వీటన్నింటిని రెండు రోజుల్లో పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా జీరో డోర్ నెంబర్ గృహాల్లో 9,140మంది ఓటర్లు ఉన్నారని,ఆయా ఓటర్ల నుంచి ఫారం7లను సేకరించి, సమగ్ర వివరాలతో ఆయా ఓట్లను సవరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలను ఎన్నికల విభాగం అధికారులంతా పకడ్బందీగా అమలుజేయాలని కోరారు. 6.7,8 ఫారాలను తొందరగా పరిష్కరించేందుకు బూత్ లెవెల్ అధికారులు కృషి చేయాలన్నారు.ఫొటోగ్రాఫ్, డెమోగ్రాఫ్‌లకు సంబంధించి ఒకేవిధంగా ఉన్న ఎంట్రీల వివరాలను సంబంధిత ఓటర్లకు పంపాలని, వారి నుంచి ఫారం–7లను సేకరించి, 15 రోజుల్లోగా పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. జేసీ శివశ్రీనివాస్, పాడేరు, ర ంపచోడవరం సబ్‌కలెక్టర్లు అభిషేక్, శుభం బన్సాల్, డీఆర్వో అంబేడ్కర్, ఎస్‌డీసీ మురళీ, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎన్నికల డీటీలు పాల్గొన్నారు.



ఆధ్యాత్మిక కాంతులు
సింహగిరి వరాహ పుష్కరిణి భక్తజన సంద్రంగా మారిపోయింది. కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని నిర్వహించిన పుణ్యనదీ హారతి కార్యక్రమానికి భక్తులు పోటెత్తారు. భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. కోలాటం, నృత్యాలు, సంకీర్తనలతో స్వామిని కొలిచారు. స్వరూపానందేంద్ర సరస్వతి స్వామీజీ అనుగ్రహభాషణం చేశారు. -8లో

గిరిజన పక్షపాతి వైఎస్ జగన్
- ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు
- అసైన్డ్ భూములకు పట్టాల పంపిణీ



చింతూరులో అసైన్డ్ భూముల పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు



కూనవరంలో పట్టాల పంపిణీలో పాల్గొన్న రంపచోడవరం ఎమ్మెల్యే ధనలక్ష్మి, మాట్లాడుతున్న అనంతబాబు

చింతూరు: గిరిజనులకు ప్రత్యేక పథకాలు అందించడం ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గిరిజన పక్షపాతిగా నిలుస్తున్నారని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత ఉదయ్‌భాస్కర్ అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో వారు అసైన్డ్ భూములు సాగుచేస్తున్న గిరిజనులకు పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వాలు కూడా గిరిజనుల సమస్యలను పట్టించుకోలేదన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక పోడు భూములకు సంబంధించి నియోజకవర్గంలో 19 వేలమంది గిరిజనులకు 47 వేల ఎకరాలకు హక్కులు కల్పించినట్టు తెలిపారు. భూమిలేని ఎంతోమంది పేద గిరిజనులు ఎంతోకాలంగా ప్రభుత్వ భూములు సాగు చేస్తున్నారని, వారికి ఆ భూములపై హక్కులు లేకపోవడంతో ప్రభుత్వ పథకాలు పొందలేక పోతున్నారని వారు పేర్కొన్నారు. దీనిపై దృష్టిసారించిన ప్రభుత్వం వారికి ఆ భూములపై హక్కులు కల్పించాలనే లక్ష్యంతో లబ్ధిదారులను గుర్తించి ప్రస్తుతం పట్టాలు ఇస్తోందని వారు తెలిపారు. ఐటీడీఏ పీవో కావూరి చైతన్య మాట్లాడుతూ అసైన్డ్ భూములు సాగు చేస్తున్న గిరిజనులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న సొంతభూమి కల నెరవేరడం ఎంతో మంచి పరిణామమన్నారు. ఈ సందర్భంగా చింతూరు మండలంలో అసైన్డ్ భూములకు సంబంధించి 48 మందికి 124.32 ఎకరాలకు పట్టాలు, 20 ఏళ్లక్రితం పట్టాలు పొందిన 142 మందికి 610 ఎకరాలకు సంబంధించిన యాజమాన్య హక్కు పత్రాలను ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ కమిషన్ సభ్యుడు చిచ్చడి మురళి, ఎంపీపీ సవలం అమల, వైస్ ఎంపీపీలు యడమ అర్జున్, మేడేపల్లి సుధాకర్, కో ఆప్షన్ మెంబర్ ఎండి అక్బర్‌అలీ, సొసైటీ చైర్మన్ శ్యామల విజయ్‌రెడ్డి, తహసీల్దార్ కారం సుబ్బారావు, ఎంపీడీవో రవి బాబు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

భూములపై సర్వహక్కులు..

కూనవరం: అసైన్‌మెంట్ పట్టాలు పొందిన గిరిజన రైతులకు ఆ భూములపై సర్వ హక్కులు ఉంటాయని, రుణాలు, వ్యవసాయ పరికరాలు పొందవచ్చని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఐదు గ్రామాలకు చెందిన 33 మంది గిరిజన రైతులకు 98.48 ఎకరాలకు డీకెటీ పట్టాలు పంపిణీ చేశారు. గిరిజనులను భూ యజమానులుగా చూడాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పం అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాయం రంగమ్మ, జెడ్పీటీసీ గుజ్జా విజయ, మండల కన్వీనర్ ఆలూరి కోటేశ్వరరావు, మేరుకులం, ఆరెకటిక రాష్ట్ర డైరెక్టర్లు గంగాధర్, ఎ. వెంకట్రామారావు, ఎంపీటీసీ కొమ్మాని అనంతలక్ష్మి, తహసీల్దార్ కె.అనసూయ,మాజీ వైఎస్ ఎంపీపీ గుజ్జాబాబు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పూర్ణానందం, సొసైటీ అధ్యక్షుడు ఎస్.కొండలరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

రాగి వైరు, ఆయిల్ అపహరణ

చింతూరు: మండలంలోని ఏడుగురాళ్లపల్లి, నిమ్మలగూడెంలో ఆదివారం అర్ధరాత్రి దొంగలు హల్‌చల్ చేశారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు సంబంధించిన రాగివైరు, ఆయిల్‌ను అపహరించారు. ఏడుగురాళ్లపల్లిలో సచివాలయానికి సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్, నిమ్మలగూడెంలో వ్యవసాయ విద్యుత్ లైనుకు సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్లను పగులగొట్టి వాటిలో వైండింగ్‌కు వినియోగించే రాగివైరు, ఆయిల్‌ను చోరీ చేసినట్టు విద్యుత్ అధికారులు తెలిపారు. చోరీకి గురైన సామగ్రి విలువ రూ.5లక్షల వరకు ఉంటుందని వారు తెలిపారు. లైన్ ఇన్‌స్పెక్టర్లు గణేష్, శ్రీనివాసరావు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

శబరిమలైకు అయ్యప్ప మాలధారులు

ముంచంగిపుట్టు: మండలంలోని జోలాపుట్టు పీఠంలో అయ్యప్ప మాలధారులు 55 మంది సోమవారం శబరిమలైకు పయనమైయ్యారు. గత 41 రోజులు భక్తిశ్రద్ధలతో స్వామి దీక్ష చేశారు. మాచ్‌ఖండ్ ఈఈ ఉదయ్‌కుమార్ స్వాములకు ఇరుముడులు కట్టారు. జోలాపుట్టు అయ్యప్ప సేవా పీఠం గురుస్వాములు సూరిబాబు,రాంబాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

సాక్షి ... ఉద్యోగ అవకాశాలు

WANTED
COMPUTER OPERATORS
Qualification : B.Sc (Chemistry)
49-54-15/2, B.S.Layout,
1st Lane, Seethammadhara,
Visakhapatnam.
M:9493244144 / 9949716074

ది జిల్లా కేంద్రసహకార బ్యాంకు లిమిటెడ్, విశాఖపట్నం
ఖాతాదారులకు విజ్ఞప్తి
మా బ్యాంకు బ్రాంచీల యందు ఖాతాలు కలిగియున్న ఖాతాదారులు భారతీయ రిజర్వు బ్యాంకు వారి కె.వై.సి (KYC) నిబంధనలు ప్రకారం తమ యొక్క; (1) గుర్తింపు పొందిన వ్యక్తిగత ఫోటో పత్రము, (2) నివాస ధృవీకరణ పత్రములు బ్యాంకునకు వెంటనే సమర్పించవలసినదిగా కోరుచున్నాము. లేని యెడల అట్టి ఖాతాలపై బ్యాంకు లావాదేవీలు తే. 10.12.2023ది తర్వాత అనుమతించబడవు. కావున ఖాతాదారులు అందరు పై విషయమై బ్యాంకు వారితో సహకరించవలసినదిగా కోరడమైనది.
విశాఖపట్నం,
తే.28.11.2023 ది.
డి.వి.ఎస్.వర్మ
ముఖ్య కార్యనిర్వహణాధికారి

పుణ్యనదీ హారతితో ఆధ్యాత్మిక కాంతులు


వరాహ పుష్కరిణి వద్ద వేదికలపై నిలబడి నక్షత్ర హారతులు అందజేస్తున్న అర్చకులు


దీపారాధన చేసేందుకు దీపాలతో నిలబడిన మహిళలు

- సింహాచలేశుని వరాహ పుష్కరిణిలో విశేష కార్యక్రమం
- ఎనిమిది మంది అర్చకులతో నక్షత్ర హారతి
- పరవశించిన భక్తజనం.. పాల్గొన్న శారదా పీఠాధిపతి

సింహాచలం: కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని సోమవారం సాయంత్రం వరాహ పుష్కరిణికి జరిగిన పుణ్యనదీ హారతి(గంగా హారతి) కార్యక్రమానికి భక్తులు పోటెత్తారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈ సారి ఎనిమిది మంది అర్చకులు ఒకే సారి వరాహ పుష్కరిణికి ఇచ్చిన హారతిని చూసి పరవశించారు. భక్తి పారవశ్యంలో మునిగి తేలారు. భక్తులు పుష్కరిణి గట్టుపై పెద్ద ఎత్తున దీపారాధన చేశారు. కోలాటం, నృత్యాలు, సంకీర్తనలతో స్వామిని కొలిచారు. ముందుగా సింహాచలం దేవస్థానానికి చెందిన కొండదిగువ వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి వెంకన్న ఉత్సవమూర్తులను సాయంత్రం 5 గంటలకు తిరువీధిగా వరాహ పుష్కరిణి వద్దకు తీసుకొచ్చారు. అక్కడ వేదికపై ఉత్సవమూర్తులు, శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనం నిర్వహించారు. అనంతరం ద్వయ హారతులు, నక్షత్ర హారతి, కుంభ హారతి స్వామికి సమర్పించారు. తర్వాత ఎనిమిది మంది అర్చకులు పుష్కరిణికి ఇరువైపులా ఏర్పాటు చేసిన ఎనిమిది వేదికలపై నిలబడి.. వరాహ పుష్కరిణికి నక్షత్ర హారతిలు ఇచ్చారు. అనంతరం పుష్కరిణి గట్టుపై మహిళలు పెద్ద ఎత్తున దీపాలు వెలిగించారు. శ్రీ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి స్వామిని దర్శించుకుని నదీ హారతిని తిలకించారు. ఈవో ఎస్.శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో ఇంజినీరింగ్ అధికారులు భక్తులకు ఇబ్బంది లేకుండా విశేష ఏర్పాట్లు చేశారు. స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్, ప్రధానార్చకుడు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, ఇరగవరపు రమణాచార్యులు, పురోహిత్ అలంకారి కరి సీతారామాచార్యులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు గంట్ల శ్రీనుబాబు, సంపంగి శ్రీనివాసరావు, వారణాసి దినేష్‌రాజ్, సువ్వాడ శ్రీదేవి, ముదుండి రాజేశ్వరి, వంకాయల సాయి నిర్మల తదితరులు పాల్గొన్నారు.


వరాహ నరసింహ, ప్రహ్లాద వేషధారణ

మహిమాన్వితమైనది కార్తీక మాసం

మహిమాన్వితమైనది కార్తీక మాసం అని స్వరూపానందేంద్ర సరస్వతి స్వామీజీ అన్నారు. నదీ హారతి ఉత్సవంలో స్వామీజీ అనుగ్రహ భాషణం చేశారు. మహా శివుడు, మహా విష్ణువులకు ఎంతో ఇష్టమైన మాసం కార్తీకమాసం అన్నారు. ఈ సారి సింహాచలం దేవస్థానంలో ఎంతో వైభవంగా నదీ హారతి కార్యక్రమాన్ని నిర్వహించిందన్నారు. దేవస్థానం ఈవో ఎస్.శ్రీనివాసమూర్తిని ఈ సందర్భంగా అభినందించారు.

గిరిజన విద్యార్థులకు క్రీడల్లో ప్రోత్సాహం

- రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే


గిరిజన విద్యార్థులతో ఐటీడీఏ పీవో సూరజ్‌గనోరే

రంపచోడవరం: గిరిజన విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సాహించేందుకు చర్యలు తీసుకుంటామని రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే తెలిపారు. స్వాతంత్ర సమరయోధుడు బిర్సా ముండా జయంతి వేడుకలను పురస్కరించుకొని రాష్ట్రంలోని 8 ఐటిడీఏల పరిధిలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఈ నెల 23 నుంచి 26వ తేదీ వరకు విశాఖలో క్రీడా పోటీలు నిర్వహించారు. గిరిజన స్వాభిమాన ఉత్సవాలు పేరుతో నిర్వహించిన ఈ పోటీల్లో రంపచోడవరం ఐటీడీఏ నుంచి 35 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వివిధ పోటీల్లో బహుమతులు సాధించిన విద్యార్థులు సోమవారం ఐటీడీఏ పీవోను కలిశారు. జావిలిన్‌త్రోలో రెండవ స్థానంలో సిల్వర్ మెడల్‌ను కాకవాడ ఆశ్రమ పాఠశాల చెందిన ఎం.లక్ష్మి, మూడో స్థానంలో కొత్తవీధి ఆశ్రమ పాఠశాలకు చెందిన కె. రాజారెడ్డి, వ్యాసరచనలో మూడో బహుమతి కాకవాడ ఆశ్రమ పాఠశాల చెందిన ఎం.యోగిత సాధించారు. వీరిని పీవో అభినందించారు. ఈ సందర్భంగా పీవో సూరజ్ గనోరే మాట్లాడుతూ ఏజెన్సీలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్, గురుకుల పాఠశాలలు, గిరిజన ఆశ్రమ పాఠశాల్లో చదువుతున్న విద్యార్థులకు జిల్లా, రాష్ట్ర స్థాయి, జాతీయస్థాయి ఆటల పోటీలలో పాల్గొనే విధంగా ప్రోత్సహిస్తామన్నారు. ఏపీవో శ్రీనివాసరావు, ఏజెన్సీ డీఈఓ మల్లేశ్వరరావు, పీడీలు కె.తిరుపతిరావు, ఎ.బాలరాజు, లక్ష్మి, పోతురాజు, పీఈటీలు ప్రసాద్‌లు పాల్గొన్నారు.

ముగిసిన బిర్సా ముండా జయంతి వేడుకలు


కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గిరిజన వేషధారణలో విద్యార్థులు

మారేడుమిల్లి: స్థానిక ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ పాఠశాలలో ఈ నెల 15 నుంచి నిర్వహిస్తున్న ఆదివాసీ పోరాటయోధుడు బిర్సా ముండా జయంతి వేడుకలు సోమవారంతో ముగిశాయి. ప్రిన్సిపాల్ టి. అరుణా కుమారి మాట్లాడుతూ బిర్సాముండా జీవిత చరిత్ర గురించి విద్యార్థులకు వివరించామన్నారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలపై వ్యాసరచనలు, వక్తృత్వ తదితర పోటీలు నిర్వహించినట్టు చెప్పారు. ప్రతి ఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వయంగా గిరిజన వంటకాలు చేసి ఉపాధ్యాయులకు వడ్డించారు.

మూడెకరాల్లో గంజాయి తోటలు ధ్వంసం


పంటను ధ్వంసం చేస్తున్న పోలీసులు


పంటను తగులబెడుతున్న పోలీసులు

- రైతు పట్టా రద్దు చేసి అరెస్ట్ చేస్తాం

కొయ్యూరు: బూదరాళ్ల పంచాయతీ నల్లబిల్లి, అన్నవరం, గేదెరొబ్బలో గిరిజనులు పండిస్తున్న మూడు ఎకరాల గంజాయితోటను సోమవారం మంప ఎస్ఐ లోకేష్‌కుమార్ ఆధ్వర్యంలో ధ్వంసం చేశారు. ఆపరేషన్ పరివర్తన్‌లో భాగంగా ఎస్పీ తుహీన్ సిన్హా, చింతపల్లి అదనపు ఎస్పీ ప్రతాప్‌శివకిషోర్ ఆదేశాలను అనుసరించి సీఐ స్వామినాయుడు ఆధ్వర్యంలో గంజాయి తోటలపై దాడులు చేశారు. పంట వేసిన రైతులను గుర్తించి ఇచ్చిన పట్టాలను రద్దు చేయిస్తామని సీఐ తెలిపారు. దీంతోపాటు పంటను వేసిన రైతులను కూడా అరెస్ట్ చేస్తామన్నారు. గ్రామాల్లో గంజాయి సాగు చేయరాదని చెప్పున్నా, కొందరు రహస్యంగా సాగు చేస్తున్నారని వెల్లడించారు. చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఆటో బోల్తా.. చికిత్స పొందుతూ ఒకరి మృతి


క్షతగాత్రులను 108లో తరలిస్తున్న సిబ్బంది

డుంబ్రిగుడ: మండలంలోని జైపూర్ జంక్షన్ జాతీయ రహదారిలో అదుపు తప్పి ఆటో బోల్తాపడిన సంఘటనలో ఒడిశాకు చెందిన ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఎస్ఐ సంతోష్‌కుమార్ అందించిన వివరాలు. ఒడిశా రాష్ట్రం వైపు వెళ్తున్న ఆటో బోల్తాపడటంతో ఆ రాష్ట్రంలోని కొల్లురు గ్రామానికి చెందిన వ్యక్తులు గాయపడ్డారు. స్థానికుల సమాచారంతో వీరిని 108 వాహనంలో అరకులోయ ఏరియా ఆస్పత్రిలో చేర్చారు. వీరిలో ప్రేమ్‌చంద్ అనే యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి

మాడుగుల: అక్రమ గంజాయి రవాణాపై ప్రత్యేక దృష్టి సారించడంతో చాలా వరకు గంజాయి రవాణాను నియంత్రించడం జరిగిందని, అనకాపల్లి డీఎస్పీ వి.సుబ్బరాజు అన్నారు. మాడుగుల పోలీసు స్టేషన్‌ను ఆయన సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. విశాఖ మన్యం నుంచి తరలించే గంజాయికి అడ్డుకట్టవేయడానికి నర్సీపట్నం, మాడుగుల ప్రధాన రహదారుల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నిఘా ప్రాంతాల్లో మొబైల్ బృందాలు తిరుగుతున్నందున గంజాయి కేసులు తగ్గాయన్నారు. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది గంజాయి కేసులు తగ్గాయన్నారు. ఎవరైనా సైబర్ నేరానికి పాల్పడితే వెంటనే, దగ్గరలో ఉన్న పోలీసుస్టేషన్‌కు సమాచారం అందించడంతో పాటు, 1902కు కాల్ చేయాలన్నారు.

జగనన్న పాలనలో పేదల జీవన ప్రమాణాలు మెరుగు


రాజుపేట సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు

- ఓటు అడిగే హక్కు వైఎస్సార్‌సీపీకే ఉంది
- ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు

వీఆర్ పురం: రాష్ట్రంలో ఓటు అడిగే హక్కు వైఎస్సార్‌సీపీకే ఉందని ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ,ఎమ్మెల్సీ అనంతఉదయ భాస్కర్(బాబు) అన్నారు.రాజుపేట సచివాలయంలో సోమవారం జరిగిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల చెంతకే పాలన అందుతోందన్నారు. ప్రతి ఇంటికి మేలు జరిగేలా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తోందన్నారు. కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ మౌలిక సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేస్తుందన్నారు.

సచివాలయ పరిధిలో ఇప్పటి వరకు లబ్ధిదారులకు ప్రభుత్వం ద్వారా చేకూర్చిన లబ్ధిని వివరించారు. అనంతరం గ్రామానికి 400 కుటుంబాలకు టార్పాలిన్లు పంపిణీ చేశారు. ఎస్టీ కమిషన్ సభ్యుడు చిచ్చడి మురళి, తహసీల్దార్ ఎన్.శ్రీధర్, ఎంపీడీవో ఆర్.ఫణేంద్ర , సర్పంచ్ వడ్లానపు శారద, వైస్ ఎంపీపీ ముత్యాల భవానీ, ఎంపీటీసీ బందం విజయలక్ష్మి, సీఐ గజేంద్ర, ఎస్ఐ బి.వెంకటేష్, పంచాయతీ సెక్రటరీ సీహెచ్.శ్రీనివాస్, మండల పార్టీ కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు, మాజీ కన్వీనర్ గోపాల్, సీఎస్ మండల ఇన్‌చార్జి బొడ్డు సత్యనారాయణ, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిషన్ సభ్యుడు బాలు, వెంగళరావు, కాంతారావు, బాలరాజు, గౌతమ్, ఉప సర్పంచ్ రాము, సాయి, ఉమ, పవన్, నరేష్, చినరాజారావు, గంగులు, శ్రీనివాస్, మురళి, రామకృష్ణ , జయరాజ్, నాగేశ్వరరావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం


వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడుతున్న పీవో సూరజ్ గనోరే

- రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే
- రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశం

రంపచోడవరం: ఏజెన్సీలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే అన్నారు. పీవో సోమవారం వ్యవసాయశాఖ, తహసీల్దార్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో ఆయన మాట్లాడారు ధాన్యం కొనుగోలుకు 44 క్లస్టర్లను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ప్రతీ కొనుగోలు కేంద్రంలో వివరాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం తరలించే వాహనాలకు జియో ట్యాగింగ్ సిస్టమ్ ఉంటుందన్నారు. ఏజెన్సీలో ఎంపిక చేసిన ఆర్‌బీకెల్లో ధాన్యం కొనుగోలు జరుగుతుందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకునేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో పరికరాలు ఏర్పాటు, సిబ్బంది నియామకంపై చర్చించారు. రంపచోడవరం మండలంలో ఆరు, మారేడుమిల్లి మండలంలో ఒకటి, దేవీపట్నం మండలంలో నాలుగు, గంగవరం మండలంలో నాలుగు, అడ్డతీగల మండలంలో మూడు, వై.రామవరం మండలంలో నాలుగు, రాజవొమ్మంగి మండలంలో ఆరు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు పీవో వివరించారు. ఈ ఏడాది 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఏడీఏలు సీహెచ్‌కేవీ చౌదరి, కె.సావిత్రి, డివిజనల్ పౌరసరఫరాల అధికారి సి. శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

ఐటీడీఏ స్పందనకు 54 అర్జీలు

రంపచోడవరం: స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన స్పందనలో గిరిజనుల నుంచి పీవో సూరజ్‌గనోరే, సబ్ కలెక్టర్ శుభం బన్సల్ 54 అర్జీలను స్వీకరించారు. మన్యం వీరుడు అల్లూరి నడయాడిన పైడిపుట్ట గ్రామంలో రచ్చబండ, షెడ్లు నిర్మించాలని, అల్లూరి దాడి చేసిన అడ్డతీగల పాత పోలీస్ స్టేషన్‌ను పర్యాటకులను ఆకర్షించే మాదిరిగా పార్కులా అభివృద్ధి చేయాలని అల్లూరి సీతారామరాజు యువజన సంఘం అధ్యక్షుడు పడాల వీరభద్రరావు, దంగేటి సత్తిబాబు, శేషచారి కోరారు.

- 2018-19లో 11 మండలాల్లో 118 మంది విద్యావలంటీర్లు పనిచేస్తే ఆరు నెలలకు మాత్రమే గౌరవ వేతనం చెల్లించారని, మిగిలిన వేతనం చెల్లించాలని మారేడుమిల్లి మండలం పుల్లంగి గ్రామానికి చెందిన వీరవత్తుల డేవిడ్ బాబు, వలల వీరపురెడ్డి, చిక్కుడు వీరపురెడ్డి వినతిపత్రం అందజేశారు.
- వై.రామవరం మండలం ఎగువ ప్రాంతంలోని బొడ్డగండి పంచాయితీకి అంబులెన్సు ఏర్పాటు చేయాలని, మంగంపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు నివాసం ఉండేందుకు కార్టర్లు నిర్మించాలని మంగంపాడు గ్రామానికి చెందిన సారం కోట అబ్బాయి రెడ్డి, నైని లచ్చిరెడ్డి, నైని పండయ్య కోరారు.పీహెచ్‌సీలో ఖాళీ నర్సుల పోస్టులు భర్తీ చేయాలని, ఉపాధ్యాయులకు క్వార్టర్స్ ఏర్పాటు చేయాలని వారు అర్జీలో పేర్కొన్నారు.
- పాలగెడ్డ నుంచి బొడ్డగండి మధ్యలో ఉన్న ఘాట్ రోడ్డుకు మరమ్మతులు చేయాలని వారు కోరారు. రంపచోడవరం పంచాయతీ పరిధిలోని రంపచోడవరం - బందమామిడి గ్రామాల మధ్యలోని కాలువపై వంతెన ఏర్పాటు చేయాలని బీఎస్ఎన్ రాజు, కారం జగదీష్, కె.వెంకటేశ్వర్లు అధికారులను కోరారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రాధాన్యం


తాగునీటి ట్యాంకును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, పక్కన ఎంపీపీ రమేష్, నేతలు

కొయ్యూరు: తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నామని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. మర్రివాడలో రూ.25లక్షలతో నిర్మించిన తాగునీటి ట్యాంకు ఎంపీపీ బడుగు రమేష్‌తో కలిసి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరిస్తున్నామన్నారు. సురక్షిత నీటిని సరఫరాకు చర్యలు తీసుకున్నామన్నారు. తాగునీటి ట్యాంకు ద్వారా 112 గృహాలకు కుళాయిల ద్వారా నీరు సరఫరా అవుతుందన్నారు. నీటి ట్యాంకును సొంత ఆస్తిలా భావించి, సురక్షితంగా ఉంచుకునేలా చూసుకోవాలన్నారు. టీడీపీ, జనసేన తదితర ప్రతిపక్ష పార్టీలు ప్రజలను మోసం చేసేందుకు కుట్ర రాజకీయాలు చేస్తోందని, అప్రమత్తంగా ఉండాలన్నారు. వైఎస్సార్‌సీపీకి రానున్న ఎన్నికల్లో మద్దతు ఇచ్చి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. జెడ్పీటీసీ సభ్యుడు వారా నూకరాజు, సర్పంచ్ సత్యవేణి, వైస్ ఎంపీపీలు వెంకటరమణ, నూకాలు, మండల పార్టీ అధ్యక్షుడు బాబులు, చింతపల్లి ఏఎంసీ చైర్‌పర్సన్ రాజులమ్మ, కన్వినర్ సుధాకర్, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి సూరిబాబు, ట్రైకార్ డైరెక్టర్ సరస్వతి, జిల్లా పార్టీ కార్యదర్శి సత్యనారాయణ, నేతలు అచ్చిరాజు, తాతారావు, రామారావు, శేఖర్ పాల్గొన్నారు.


మారేడుమిల్లిలో బోరు పనులను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

మారేడుమిల్లి: గంగాలమ్మ, దొరల వీధి తదితర ప్రాంతాల్లో ఎంపీపీ నిధులతో నిర్మించనున్న తాగునీటి బోరు పనులను ఎంపీపీ సార్ల లలితకుమారి, నేతలు సోమవారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయా కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు గొర్లె బాలాజీ బాబు, సర్పంచ్ కొండా జాకబ్, కన్వీనర్ సత్తి సత్యనారాయణ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు జి.ధర్మరాజు, వైస్ సర్పంచ్ బి.వీరబాబు, బాబీ పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్రా'కు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం

అడ్డతీగల: ఆడుదాం-ఆంధ్ర పేరుతో రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న క్రీడా సంబరంలో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియ సోమవారం నుంచి ప్రారంభమైనట్టు ఎంపీడీవో కె.బాపన్నదొర తెలిపారు. ఆసక్తి ఉన్న 15 ఏళ్ల పైబడిన స్త్రీ, పురుష క్రీడాకారులు గ్రామ సచివాలయాల్లో గ్రామ వలంటీర్ల ద్వారా డిసెంబర్ 13 వరకూ వివరాలు రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చన్నారు. మరిన్ని వివరాలకు 1902 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయవచ్చన్నారు. మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో డిసెంబర్ 15 నుంచి ఫిబ్రవరి 3 వరకూ పోటీలు నిర్వహించనున్నట్టు తెలిపారు. క్రికెట్ ,వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బాల్‌బ్యాడ్మింటన్ డబుల్స్ తదితర క్రీడాంశాల్లో పోటీలు ఉన్నట్టు చెప్పారు.

రాజవొమ్మంగి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆడుదాం ఆంధ్రా పేరుతో క్రీడా పోటీలు నిర్వహించనున్నదని, ఈ క్రీడల పట్ల ఆసక్తి గల వారు దగ్గరలోని సచివాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని స్థానిక ఎంపీడీఓ ఎల్. యాదగిరీశ్వరావు కోరారు. ఆయన మాట్లాడుతు సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్ల వద్ద ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education
■ ONE SITTING : 10th, 12th, B.A, B.Com, B.Sc, M.Com, MBA, BBA, B.Tech., BCA, Veternery/Fisheries/ Dairy Science. (Eligible for Govt Jobs) Cont ✆ : 73383 76874 [R-212]

నర్సింగ్ అడ్మిషన్లు జరుగు చున్నవి
■ Manisha of Nursing, Vizag అడ్మిషన్లు, GNM, B.Sc నర్సింగ్, PB B.Sc నర్సింగ్, M.Sc నర్సింగ్, GNM కి MEC, CEC అర్హత, Bi.P.C కి B.Sc నర్సింగ్, అడ్మిషన్లు జరుగుచున్నవి. ✆ 92466 75657 [V- 796954]

Real Estate
PLOT FOR SALE
■ వైజాగ్ - కొత్తవలసకు దగ్గరలో వేపాడ దగ్గర 100 చ॥గ॥ల ఇంటి స్థలం కేవలం రూ. 2,60,000/- (Fixed Price) మాత్రమే. ఫోన్ : 88855 74666, 99850 55770 [V-2270]

Services
BUSINESS OFFER
■ కంపెనీ అన్ని రకాల బిజినెస్ ల్యాప్ ప్రాజెక్ట్సు అందిస్తుంది.వ్యక్తిగత,విద్య,టేక్ఓవర్ అగ్రికల్చర్ ఏజెంట్‌కావలెను.DMA Welcome, Salary + కమీషన్ ఆఫీసు, ఖర్చులు, ✆ 9311685170. [T-1258784]

CHANGE OF NAME
■ I, undersigned ESWARA RAO ANADAVARAPU (Old name) S/o. Andavarapu Vishnu Murty R/o Flat No 6014, MVV City, PM Palem, Madhurawada, Visakhapatnam, 530041. Changing my name From ESWARA RAO ANADAVARAPU (Old Name) To ESWARA RAO ANDAVARAPU (New Name) Shall Hence Forth I am Being Called As ESWARA RAO ANDAVARAPU (New Name) For all Purposes [DA-30511]

GOLD LOANS
■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 11342]

HOMEOPATHY CLINIC
■ డా॥డి.రాజశేఖర్‌రెడ్డి సీనియర్ హోమియోపతిక్ డాక్టర్ గారిచే అన్ని దీర్ఘ/స్వల్పకాలిక ఆరోగ్య సమస్యలకు హోమియోపతి చికిత్స చేయబడును. Opp. విజయ డయోగ్నస్టిక్, గురుద్వార బస్‌స్టాప్, VSP. సెల్: 91217 35141. [V- 797015]

OLD AGE HOME
■ వృద్ధులకు మంచాన ఉన్నవారికి అహ్లాదకర వాతావరణంలో 8 వేలకే షేరింగ్ రూమ్ డాక్టర్లు, నర్స్ 24 గం॥ మీ ఇంటి వద్దకే సేవలు. @ పంజాబ్ హోటల్ జం॥ హైవే ప్రక్కన. ఫోన్ : 63046 41223 [V- 672]

TOURS & TRAVELS
■ పంచారామాలు యాత్ర Dec - 03 & 10 - రూ. 2000/- శబరిమల యాత్ర Dec.- 20, 27. 10 రోజులు - 9500/-, శ్రీశైలం యాత్ర. Dec.-23. 3 రోజులు - 3500/- Sri Sivarama Tours & Travels. ఫోన్ : 85005 53912, 0891-4432952 [V- 5966]

T.V. REPAIR
■ SVS TV రిపేర్స్ : 83677 16961 LED, LCD, A/C, వాషింగ్ మిషన్స్, ఫ్రిజ్, మైక్రోఓవెన్, మీ ఇంటి వద్దనే స్పాట్ రిపేర్ చేయబడును. 25 సం॥ Ex, 5 సం॥ వారంటీ కలదు. [V-797068]

Wanted
■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926. [M-1221927]
■ ప్రముఖ బ్యూటీ సెలూన్ నందు పనిచేయుటకు 30 సంవత్సరాల లోపు ఫీమేల్ హెల్పర్స్ కావలెను. Qlf : Inter, Salary : 18,000/- అనుభవం అవసరం లేదు. ఫోన్ : 74162 98337 [V-797394]
■ సెక్యూరిటీగార్డులు కావలెను : 30 రోజులు పనిచేయుటకు రూ.500/-. గాజువాక / అనకాపల్లి ఏరియాల్లో పనిచేయుటకు. సంప్ర : 81795 52684, 99666 82926 [V-2914]
■ వైజాగ్‌లో గల ప్రముఖ షాపింగ్ మాల్స్‌లో పనిచేయుటకు 18-35 వయస్సు గల యువతి, యువకులు కావలెను. జీతం : 12000/- టూ 18,000/- + ఫుడ్, రూమ్, సదుపాయం కలదు. ఫోన్ : 97051 94330, 99499 04532 [V-26456]
■ Work From Home, Part - Time, Ladies and Gents, all are Eligible. Health Product Promotion. Good Income. Contact : 93464 10329 [V- 2269]
■ Wanted Teachers to Teach Primary Classes for Telugu & English, Social, Science and Incharge. Sri Kumar's Talent School, Kanithi Road, Gajuwaka. Cont : 98490 80588, 99667 47775 [V- 796953]
■ Wanted ATM Custodians, Field Job, Locaion : Madhavadhara. Qlf : Inter / ITI / Diploma / Degree. Sal : 10 K to 16 K + Ins. + PF + ESI. Ph : 99085 00525 [V- 36508]
■ మీరు ఉన్నచోటు నుండి డిజిటల్‌గా వర్క్ చేస్తూ ప్రముఖ గ్లోబల్ కంపెనీలో అధిక ఆదాయం సంపాదించవచ్చు. (పార్ట్ / ఫుల్ టైం) 100% ఎటువంటి ఫీజులు ఉండవు. ఫోన్ : 97015 05819 [V-797065]
■ Wanted Male and Female Non Teaching Staff in a Reputed Educational Organisation Qualification Any Inter/ Degree/ PG, Age Limit: 21 to 45 years. Salary : Negotiable, working Location: Gajuwaka, Vizag. Contact: 8008556073, 9989893943 [G-4851]
■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం జీ: 18K ఫోన్ : 9640258899/ 9640468899 [H-793657]

రియల్టీ సమాచారం కొరకు లాగాన్ కండి www.sakshi.com

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.
అనకాపల్లి : 9010546644
యలమంచిలి : 9951602901
చోడవరం : 9010210265
నర్సీపట్నం : 9010234557
పాడేరు : 9010973030
విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.475/-
అదనపు లైను రూ.100/-
+ 5% జి.ఎస్.టి. అదనం